# కార్పొరేట్ ఆస్పత్రి స్థాయిలో చింతకాని పీహెచ్‌సీ

## జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు

చింతకాని, అక్టోబర్ 22: నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు... అనే నానుడి నుంచి నేను వస్తాను కొడుకో సర్కారు దవాఖానాకు అన్న చందంగా మారింది తెలంగాణ రాష్ట్రంలోని సర్కారు వైద్యశాలల పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక మన రాష్ట్ర నిధులతో ప్రభుత్వ ఆస్పత్రులకు మెరుగైన మౌలిక వసతుల కల్పించింది. చింతకాని ప్రభుత్వ ఆస్పత్రికి నాలుగేళ్లుగా కార్పొరేట్ హంగులు సమకూరుతున్నాయి. గతం కంటే భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లోని భవనాలకు మరమ్మతులు, అత్యాధునిక ల్యాబ్ సౌకర్యం, ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డు, తదితర సౌకర్యాలు కల్పిస్తూ ప్రజలను ప్రభుత్వ ఆసుపత్రుల వైపు ఆకర్శించే విధంగా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు నిర్వహించి బాలింతలకు నగదు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు, కేసీఆర్ కిట్ అందజేస్తున్నారు. గర్భిణుల కోసం ప్రతినెలా వైద్య పరీక్షల నిమిత్తం 102ను ఏర్పాటు చేశారు. ఆ వాహనం ద్వారా వారిని ఆసుపత్రికి తీసుకొచ్చి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తున్నారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో ప్రస్తుతం ఓపీ సంఖ్య రోజుకు 200పైగా, సీజన్లో 300 పైగా ఉంటుంది. ప్రస్తుతం 24గంటలు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి సోమవారం ప్రత్యేకంగా గర్భిణులకు పరీక్షలు, శుక్రవారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, బుధవారం చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం, తెమడ, మలేరియా, టైఫాయిడ్, హెచ్ఐవీ, హెపటైటిస్ పరీక్షలు చేపడుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు కార్పొరేట్ హంగులు తీర్చిదిద్దడంతో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు లేవు.





చింతకాని పీహెచ్‌సీ, వైద్యశిబిరాలు ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్(ఫైల్)

**జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు**

జాతీయ కుటుంబ సంక్షేమం, ఆరోగ్య మిషన్, న్యూఢిల్లీ వారి సర్వేలో చింతకాని మండల కేంద్రంలోని పీహెచ్‌సీకు ఉత్తమ నాణ్యతా ప్రమాణాలలో భాగంగా గత సంవత్సరం అవార్డు వరించింది. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పీహెచ్‌సీలకు అందించే కాయకల్ప అవార్డులో భాగంగా గత సంవత్సరం చింతకాని పీహెచ్‌సీకి వరించింది.

**మెరుగైన వైద్యసేవలు**

జిల్లాలో అత్యధిక డెంగీ కేసులు నమోదయ్యే మండలంగా చింతకాని ఉంది. డాక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమిష్టి సహకారంతో గత సంవత్సరంలో సింగిల్ డిజిట్‌కే డెంగీ కేసులను పరిమితం చేశారు. సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో కరోనా, డెంగీ సంక్షోభం సమయంలో జిల్లాలోనే తక్కువ మరణాల రేటుతో చింతకాని పీహెచ్‌సీ నిలిచింది.

**గత సంవత్సరంలో నిర్వహించిన వైద్యపరీక్షలు**

డెలివరీ కేసులు–138, ఓపీ–2లక్షలకు పైగా, ఐపీ–12,792, కుక్క, కోతి కాటుకు టీకాలు–983, డయాబెటిస్–5041, డెంగీ టెస్టులు–504 చేశారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం



చింతకాని ఆసుపత్రిలో 24గంటలు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుంది. ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంతో పాటు, భవనాలకు నిధులు మంజూరు చేయడంతో ఆసుపత్రికి నూతన శోభ సంతరించుకుంది. ప్రతిరోజు రెండొందలకు పైగా ఓపీ నడుస్తుంది. జిల్లాకు వచ్చిన రాష్ట్ర, కేంద్ర తనిఖీ బృంద సభ్యులు చింతకాని పీహెచ్‌సీ సందర్శిస్తారు. సమిష్టి కృషితో పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం.

**- డాక్టర్ తోళ్ల వెంకటేశ్వర్లు**

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, అక్టోబర్ 22: జడ్పీచైర్మన్, మధిర నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో బనిగండ్లపాడు, చొప్పకట్లపాలెం, మామునూరు, అయ్యవారిగూడెం, బీమవరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి లింగాల కమలరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, నాయకులు రామకోటయ్య, అప్పారావు, బాలరాఘవరెడ్డి, సాంబశివరావు, సత్యనారాయణరెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, జయలక్ష్మి, కృష్ణారావు, శ్రీకాంత్‌రెడ్డి, కిశోర్‌బాబు, భాస్కర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

ఎర్రుపాలెం, అక్టోబర్22: ఎర్రుపాలెం రింగ్ సెంటర్‌లోని శుభమస్తు కల్యాణ మండపంలో 2020–21లో జిల్లా పరిషత్ పాఠశాలలో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. పూర్వవిద్యార్థులందరూ తమ కుటుంబసభ్యులతో కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమ్మేళనంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొగ్గుల వీరారెడ్డి, విద్యార్థులు పరిటాల గోపాలరావు, మేకల రమేష్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబురాలు



చింతకాని: లచ్చగూడెంలో బతుకమ్మతో మహిళలు, చిన్నారులు

చింతకాని, అక్టోబర్ 22: మండలంలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం నిర్వహించారు. లచ్చగూడెం గ్రామంలో మహిళలు 11అడుగుల బతుకమ్మను పేర్చి చుట్టూతా చేరి ఆడిపాడారు. పల్లెల్లో ఆలయాల వద్ద తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించారు. సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**బోనకల్లులో..**



బోనకల్లు: బతుకమ్మలను తీసుకొస్తున్న మహిళలు, యువతులు

బోనకల్లు, అక్టోబర్22: బతుకమ్మ పండుగ పురస్కరించుకొని గ్రామాల్లో ఆదివారం మహిళలు బతుకమ్మ పండుగను జరిపారు. మహిళలు రకరకాల పూలను సేకరించి బతుకమ్మలను తయారు చేశారు. చివరిరోజు సద్దుల బతుకమ్మ కావడంతో ప్రతి ఇంటి నుంచి బతుకమ్మలను తయారు చేసుకొని ఊరేగింపుగా గ్రామ పురవీధులలో ఏర్పాటు చేసుకున్న ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. బతుకమ్మలకు రకరకాల నైవేధ్యాలు తయారు చేసుకొని బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపారు. అనంతరం బతుకమ్మలను గ్రామశివారులో గల చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట సభ్యులు

ఎర్రుపాలెం, అక్టోబర్ 22: స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు సందర్భంగా మండలంలోని అన్ని ఫార్మాసిస్టలను బుధవారం ఖమ్మం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట సభ్యులు కలిసి ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, సెక్రటరీ హరిగోపాల్, గౌరవ అధ్యక్షుడు జనార్ధన్, మధిర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు మురళీ, ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట అధ్యక్షుడు కర్నాటి సుధాకర్‌రెడ్డి, సెక్రటరీ ఫణీకుమార్, గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# కనకదుర్గాదేవి అవతారంలో అమ్మవారు





ఎర్రుపాలెం: వేంకటేశ్వరస్వామి ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు, మధిర టౌన్: కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మధిరటౌన్, అక్టోబర్ 22: శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు కనకదుర్గాదేవీ అవతారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు పీఠలపై కుర్చొని ఆలయ అర్చకుడు శ్రీనివాసశేషాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కపిలవాయి జగన్మోహన్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని లడకబజార్‌లో దేశభక్త యువ జన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో 12, 18వ వార్డు కౌన్సిలర్లు మొండితోక నాగరాణి , అరిగె రజిని, దేశభక్త యుజనవసంఘం అమ్మవారి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



చింతకాని: నాగులవంచలో పూజలు చేస్తున్న భక్తులు

**జమలాపురం ఆలయంలో..**

ఎర్రుపాలెం, అక్టోబర్ 22: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారి శ్రీదుర్గాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహాచండీహోమం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ ఉపప్రధాన అర్చకుడు ఉప్పల విజయదేవ శర్మ, ముఖ్యఅర్చకుడు మురళీమోహన్‌శర్మ, అర్చకుడు రాజీవ్‌శర్మ, వేదపండితులు, ఆలయ పర్యవేక్షకులు కే విజయకుమారి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**దుర్గాదేవి అలంకారంలో..**

చింతకాని, అక్టోబర్ 22: శ్రీదేవి శరన్నవరాత్రులలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో వాడవాడలా కోలువుదీరిన దుర్గామాత అమ్మవారు ఆదివారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా భక్తులు పూజలు చేశారు. మహిళలు సామూహిక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో జడ్పీచైర్మన్ పూజలు



ఎర్రుపాలెం, అక్టోబర్22: జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు దేవీనవరాత్రి సందర్భంగా తక్కెళ్లపాడు గ్రామంలోని శ్రీలలిత రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా అష్టఐశ్వర్యాలు, సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, నాయకులు అప్పారావు, బాలరాఘవరెడ్డి, విజయబాబు, నాగేశ్వరరావు, చిట్టిబాబు, కిశోర్‌బాబు, యరమల పరమేశ్వరరెడ్డి, భాస్కర్, సుధీర్, శ్రీనివాసరెడ్డి, మదన్మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.